ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పాఠశాల విద్యాశాఖ

# బడి పిలుస్తోంది – విద్యా వారోత్సవాలు

**(12-06-2018 నుండి 20-06-18 వరకు)**

**మంగళవారం (12-06-2018)**

## స్వాగతం

**ఉదయపు కార్యక్రమాలు:**

- ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల సహకారంతో పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రం చేసి, అలంకరించి పండుగ వాతావరణం కల్పించాలి.
- జాతీయ పతాకం ఆవిష్కరించి"**బడిపిలుస్తోంది-విద్యావారోత్సవాలు**"ను ప్రారంభించాలి.
- పూర్వ విద్యార్థులు, దాతలు, గ్రామపెద్దలు, స్వయంసహాయక బృంద సభ్యులతో "**బడిపిలుస్తోంది-విద్యావారోత్సవాలు**" పై పాఠశాలలో సమావేశం నిర్వహించాలి. ఉపాధ్యాయులను పరిచయం చేయాలి.
- **'మన ఊరు-మనబడి'** కార్యక్రమంలో పాఠశాలలో చేరిన విద్యార్థులను ఆత్మీయంగా ఆహ్వానించి పాఠశాల విద్యార్థులందరికి పరిచయం చేయాలి.
- ఈ విద్యాసంవత్సరంలో నిర్వహించేబోయే కార్యక్రమాలను తెలిపే సంస్థాగత ప్రణాళికను ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయుల సహకారంతో తయారుచేసుకొని ప్రదర్శించాలి.
- **విద్యాసంకల్పం-ప్రతిజ్ఞ:** ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, దాతలు, గ్రామపెద్దలు,యువత అంతాకలిసి పాఠశాల అభివృద్ధిని కాంక్షిస్తూ విద్యాసంకల్పం ప్రతిజ్ఞ చేయాలి.(అనుబంధం చూడండి)
- 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల ఫోటోలు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను తెలియజేసే పోస్టర్లు మరియు బ్యానర్లను ఏర్పాటుచేయాలి. (అనుబంధం చూడండి)

**మధ్యాహ్నం కార్యక్రమాలు:**

- **సెలవులు-సరదాలు:** పిల్లలు వేసవి సెలవుల్లో సరదాగా గడిపిన అంశాలపై మాట్లాడించాలి.
- పాటలు పాడించాలి. సరదా ఆటలు ఆడించాలి.
- పాఠశాలలో గత విద్యాసంవత్సరంలో తాను పొందిన అనుభూతులను, ఇష్టమైన సబ్జెక్టుల గురించి మాట్లాడించాలి.
- వారోత్సవాల ప్రణాళికను చర్చించి గోడపత్రిక మీద ప్రదర్శించాలి.

**బుధవారం (13-06-2018)**

## సంబరం

**ఉదయపు కార్యక్రమాలు:**

- పిల్లలతో బొమ్మలు గీయించి రంగులు వేయించాలి.
- రంగు కాగితాలు కత్తిరించి తోరణాలు, మాస్కులు చేయించాలి.
- రంగు కాగితాలతో బ్యాడ్జీలు, పూలగుత్తులు తయారు చేయించాలి.

**మధ్యాహ్నం కార్యక్రమాలు:**

- ఆహ్వానపత్రికలు పిల్లలతో తయారుచేయించి తరువాత రోజు ప్రాథమిక పాఠశాలల్లో జరగబోయే సామూహిక అక్షరాభ్యాసానికి, సంబంధింత విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించాలి.

- 6-10 తరగతులలో భాషలు, గణితం, సైన్సు, సోషల్ సబ్జక్టులకు చెందిన ఆసక్తికరమైన విషయాలు, ఫజిల్స్ ప్రదర్శించాలి, మాట్లాడించాలి.

- పాఠశాలలోని ప్రయోగశాలలను శుభ్రపరిచి పరికరాలను ప్రదర్శించాలి.

- మధ్యలో బడిమానివేసిన పిల్లల వివరాలను ప్రదర్శించి వారి ఇళ్ళకు వెళ్ళి, వారిని పాఠశాలకు మరలా హాజరయ్యేలా తల్లిదండ్రులతో మాట్లాడాలి.

**గురువారం (14-06-2018)** **అక్షరం**

**ఉదయపు కార్యక్రమాలు:**

- ప్రజాప్రతినిదులు, అధికారులు, ఎస్.ఎమ్.సి సభ్యులు, దాతలు, గ్రామపెద్దలు, తల్లిదండ్రులను ఆహ్వానించి పాఠశాలలో ఘనంగా **"సామూహిక అక్షరాభ్యాసం"** నిర్వహించాలి.
- సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొనే పిల్లలందరినీ గ్రామంలో రచ్చబండ/ దేవాలయం దగ్గరకుచేర్చి వారికి రంగురంగుల బెలూన్లు ఇచ్చి అక్కడి నుండి మేళతాళాలతో బడికి ఊరేగింపుగా సామూహిక అక్షరాభ్యాసానికి తీసుకొని రావాలి.
- చదువు ప్రాధాన్యత పై పాటలు / పదాలు / శ్లోకాలు పాడించాలి.
- దాతల సహకారంతో పిల్లలకు నోటుపుస్తకాలు, పెన్నులు, బ్యాగ్‌లు పంపిణీ చెయ్యాలి.
- నూతన పాఠ్యపుస్తకాలను అందజేయాలి.
- ఐదు, ఏడు, ఎనిమిదవ తరగతి పూర్తిచేసిన పిల్లల్ని సమీప హైస్కూల్లో చేర్చాలి.
- ఉన్నత పాఠశాలల్లో ఆరు, ఎనిమిది, తొమ్మిది తరగతుల్లో విద్యార్థులను చేర్పించేందుకు **"సామూహిక పాఠశాల నమోదు"** కార్యక్రమం నిర్వహించాలి.

**మధ్యాహ్నం కార్యక్రమాలు:**

- **తరగతి నాయకుని ఎన్నుకుందాం:** ప్రతి తరగతికి విద్యార్థి నాయకుణ్ణి(**సి.పి.యల్**) ఎంపిక చేయాలి. పాఠశాల విద్యార్థి నాయకుణ్ణి (**యస్.పి.యల్**) ఏకగ్రీవంగా/ఓటింగ్ నిర్వహించి ఎంపిక చేయాలి.
- బాలల సంఘాలను నియమించాలి. (గ్రంథాలయ సంఘం, క్రీడాసంఘం,స్వచ్ఛ పాఠశాల సంఘం మొదలైనవి)
- వ్యాయామ, క్రీడాపరికరాలను, ప్రముఖ క్రీడాకారుల చిత్రాలను పాఠశాలల్లో ప్రదర్శించాలి. ఆటలు ఆడించాలి. యోగా, ఫిజికల్ లిటరసీ పై అవగాహన కల్పించాలి.

**శుక్రవారం (15-06-2018)**

## అభినయం

**ఉదయపు కార్యక్రమాలు:**

- అభినయ గేయాలు, పాటలు పాడించాలి.
- **కథ చెప్పడం:** పిల్లలతో కథలు చెప్పించాలి. కొత్త ముగింపులు చెప్పమనాలి.
- గేయాలకు / పాటలకు నాట్యం చేయించాలి.
- జోక్స్ చెప్పించాలి - మూకాభినయం చేయించాలి.
- పిల్లలతో ఆహ్వాన పత్రికలు తయారుచేయించి తరువాత రోజు జరగబోయే తల్లిదండ్రుల సమావేశానికి తల్లిదండ్రులకు ఆహ్వానం పంపాలి.
- **విద్యాంజలి:** పిల్లలు, గ్రామస్తులు సేకరించుకొచ్చిన పుస్తకాలతో పాఠశాల గ్రంథాలయంలోని పుస్తకాలతో పుస్తక ప్రదర్శన ఏర్పాటుచేయాలి. (అనుబంధం చూడండి)
- పిల్లలకు నచ్చిన పుస్తకాలు ఇచ్చి ఇంటికి తీసుకువెళ్ళి చదివి తిరిగి పాఠశాలకు అప్పగించేలా చూడాలి.
- డిజిటల్ తరగతిగదుల ఉన్నచోట వాటిలో చిత్రకథలను ప్రదర్శించాలి.
- ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు చిన్న చిన్న పోటీలు నిర్వహించాలి.
- గ్రంథాలయాలలో నిర్వహించిన వేసవి శిక్షణా తరగతులలో పాల్గొన్న విద్యార్థుల అనుభవాలను చెప్పించాలి.

**మధ్యాహ్నం కార్యక్రమాలు:**

- **అవ్వ చెప్పిన కథలు:** గ్రామంలో ఉండే అవ్వలను బడికి ఆహ్వానించి వారితో కథలు చెప్పించాలి.
- సంప్రదాయ పాటలు (దంపుడు పాటలు, వరినాట్ల పాటలు), జానపద గీతాలు అవ్వలతో పిల్లలకు నేర్పించాలి.
- శాస్త్రవేత్తలు-ఆవిష్కరణలను తెలిపే సమాచారాన్ని ఉన్నత పాఠశాలల్లో ప్రదర్శించాలి.
- అన్ని తరగతుల పిల్లలకు కథలు, కవితలు రాసే సృజనాత్మక పోటీలు, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించాలి.

**16.06.2018 రంజాన్ సందర్భంగా పాఠశాలకు సెలవు**
**17.06.2018 ఆదివారం పాఠశాలకు సెలవు**

**సోమవారం (18-06-2018)**

## నందనం

**ఉదయపు కార్యక్రమాలు:**

- **" నా ఊరు - నా చెట్టు"** కార్యక్రమంలో పాఠశాలల ఆవరణంలో / విద్యార్థుల ఇళ్లలో/ ఇతర ఖాళీ ప్రదేశాలలో పిల్లలతో మొక్కలు నాటించాలి.
- 1వ, 6వ తరగతిలో చేరిన పిల్లలతో పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటించాలి. ఆ మొక్కలను పిల్లలకు దత్తతనివ్వాలి.
- పాఠశాల ఆవరణంలో స్కూల్ గార్డెన్, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలి.

**మధ్యాహ్నపు కార్యక్రమాలు:**

- గ్రీన్ స్కూల్ క్లబ్, స్కూల్ గార్డెన్ క్లబ్‌లను నియమించాలి. వాటర్ హార్వెస్టింగ్ కార్యక్రమాన్ని అమలుచేయాలి. నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఏర్పాటు చేసుకోవాలి.
- పిల్లలు సేకరించిన విత్తనాలతో "గింజల ప్రదర్శన" నిర్వహించాలి..
- **"ప్రకృతి ప్రార్థన"** చేయించాలి. (అనుబంధం చూడండి)

**మంగళవారం (19-06-2018)**

## వందనం

**ఉదయపు కార్యక్రమాలు:**

- పాఠశాలలో బోధనాభ్యసన సామగ్రిని ప్రదర్శించాలి.
- మహిళాధికారులు, వివిధ రంగాలలో ప్రముఖులైన వక్తలను ఆహ్వానించి పిల్లలను ఉద్దేశించి మాట్లాడించాలి.

**మధ్యాహ్నం కార్యక్రమాలు:**

- పిల్లలకు **"ఫ్యాన్సీ డ్రస్ పోటీలు, కూచిపూడి, భరతనాట్యం, సాంప్రదాయ నృత్యాలను"** నిర్వహించాలి.
- పిల్లలు అందరికి చిన్నచిన్న ఆటల పోటీలు నిర్వహించి బహుమతులివ్వాలి.
- ఉన్నత పాఠశాలల్లో స్ఫూర్తిదాయక ఉపన్యాసాలు, కెరీర్ గైడెన్స్ పై నిపుణులతో సూచనలు ఇప్పించాలి.

**బుధ వారం (20-06-2018)**

## అభినందనం

**ఉదయపు కార్యక్రమాలు:**

- 10వ తరగతిలో ఉన్నత ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాలకు ఆహ్వానించి స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాభిమానులు, దాతల సమక్షంలో సత్కరించాలి. ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వవిద్యార్థులను కూడా ఆహ్వానించాలి.
- వక్తలను ఆహ్వానించి నైతిక విలువలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పై ఉపన్యాసాలు ఇప్పించాలి.
- **"తల్లిదండ్రుల సమావేశం"** నిర్వహించాలి.
- ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేయాలి. మధ్యాహ్న భోజన పథక నిర్వాహకుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలుచేయాలి.

**మధ్యాహ్నం కార్యక్రమాలు:**

- **"బాలసభ"** నిర్వహించాలి.
- ఉన్నత పాఠశాలలో మాక్ పార్లమెంట్, మాక్ అసెంబ్లీ నిర్వహించాలి.
- డిజిటల్ తరగతి గదిలో బాలల చిత్రాన్ని ప్రదర్శించాలి. (బడి పిలుస్తోంది -విద్యావారోత్సవాలు కార్యక్రమంలో నిర్వహించిన అంశాలను చిత్రీకరించి పాఠశాల ప్రత్యేకత గురించి వాట్సప్, ఫేస్‌బుక్ మరియు సోషల్ మీడియాలలో అప్‌లోడ్ చేయాలి.)

**గమనిక:** **ప్రభుత్వ ఆదేశాల మేరకు రంజాన్ సెలవు తేది మారినట్లయితే తదనుగుణంగా కార్యక్రమాలను మార్పుచేయాలి.**

**విద్యాసంకల్పం ప్రతిజ్ఞ:**

................ గ్రామ ప్రజలమైన మేము విద్యాలయాన్ని పవిత్ర దేవాలయంగా భావిస్తున్నాము. చదువు ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని విశ్వసిస్తున్నాము. పాఠశాల సమర్థ నిర్వహణ ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు బాలల సర్వతోముఖ వికాసం కోసం కలిసికట్టుగా కృషిచేస్తామని నవ్యాంధ్ర సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నాము.

**విద్యాంజలి - నిర్వహణ:**

తేది. 15-06-2018న నిర్వహించే 'అభినయం' లో భాగంగా పాఠశాలలో పుస్తక ప్రదర్శన జరపాలి. దీనికోసం పిల్లలను తమ ఇంటి నుండి, ఇరుగు పొరుగువారి వద్ద నుండి పుస్తకాలు సేకరించుకురమ్మనాలి. గ్రామంలోని విద్యాభిమానులను కుడా పుస్తకాల ప్రదర్శనలో పాల్గొనమని కోరాలి. ఇలా సేకరించిన, పాఠశాల గ్రంథాలయంలోని పుస్తకాలన్నింటిని కలిపి ప్రదర్శన ఏర్పాటుచేయాలి. పుస్తకాలు ప్రదర్శించడానికి కావలసిన ఏర్పాట్లు ముందుగా చేసుకోవాలి. పిల్లలతో కథలు చదివించి వాటి గురించి మాట్లాడించాలి. స్థానిక గ్రంథాలయ సహకారాన్ని తీసుకోవాలి. ప్రదర్శన అనంతరం వాటిని పిల్లలకు ఒక వారం రోజుల పాటు చదువుకోవడానికి ఇవ్వాలి.

**ప్రకృతి ప్రార్థన:**

ది. 18-06-2018న నిర్వహించే 'నందనం' కార్యక్రమంలో భాగంగా ప్రకృతి ప్రార్థన చేయించాలి. "కిలకిలరావాలతో ప్రభాతగీతం పాడే పక్షి జాతికి, ప్రాణవాయునిచ్చి పచ్చదనాన్ని నింపే వృక్షకోటికి వినమ్రతతో నమస్కరిస్తున్నాను. చిట్టి చీమలతో శ్రమజీవన సౌందర్యాన్ని, కాకుల గుంపులతో సమైక్యతా సందేశాన్ని ఉపదేశిస్తున్న ఓ ప్రకృతి మాతా నీకు పాదాభివందనం చేస్తున్నాను. నేను ప్రకృతిలో ఒక భాగం మాత్రమేనని గుర్తిస్తున్నాను. విచక్షణతో వ్యవహరిస్తూ, మూఢనమ్మకాలు నిర్మూలించేందుకు కృషి చేస్తాననీ, ప్రకృతిని పరిరక్షించేందుకు జీవవైవిధ్యాన్ని కాపాడతాననీ, శాస్త్రీయ దృక్పథం కలిగిన విద్యార్థిగా మెలుగుతాననీ ప్రకృతి సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను".

**బాలసభ - నిర్వహణ:**

తేది. 20-06-2018న నిర్వహించే 'అభినందనం'లో భాగంగా బాలసభ నిర్వహించాలి. కొందరు విద్యార్థులను ప్రత్యేక ఆహ్వానితులుగా వేదిక పైకి ఆహ్వానించాలి. విద్యార్థులతోనే యాంకరింగ్ చేయించాలి.

- మా ఊరు ఇలా ఉంటే బాగుంటుంది.
- నేను పెద్దయ్యాక ఈ ఉద్యోగం చేస్తాను.
- మా బడికోసం నేను ఈ పనులు చేస్తాను
- అందరూ సుఖసంతోషాలతో ఉండాలంటే మనమంతా ఏంచేయాలి.

మొదలైన అంశాలపై పిల్లలతో మాట్లాడించాలి. బాగా మాట్లాడిన పిల్లలకు బహుమతివ్వాలి.

**బ్యానర్లో ఉండవలసిన అంశాలు:**

- 10వ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల ఫోటోలు
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ప్రోత్సహకాలు
- బాలల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేలా నాణ్యమైన విద్యను అందించేందుకు అత్యున్నత అర్హతలు, అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు
- ఉచిత పాఠ్యపుస్తకాలు
- ఉచిత సమరూప దుస్తులు
- పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజన పథకం
- విశాలమైన తరగతి గదులు, క్రీడామైదానాలు
- గ్రంథాలయం, ప్రయోగశాల సౌకర్యాలు
- డిజిటల్ తరగతి గదులు
- వర్చువల్ తరగతి గదులు
- ప్రతిభా అవార్డులు
- ఇన్‌స్పైర్ అవార్డులు, వైజ్ఞానిక ప్రదర్శనలు
- సృజనాత్మక, సవరణాత్మక బోధనాభ్యసన విధానాలు
- సహపాఠ్యాంశాలు
- కంప్యూటర్ విద్య
- యోగా, వ్యాయామవిద్య
- ఒత్తిడిలేని వాతావరణంలో ఆనందదాయకమైన విద్య
- బయోమెట్రిక్ విధానంలో విద్యార్థుల హాజరు నమోదు
- 9, 10 తరగతుల బాలికలకు స్వీయ సంరక్షణ కొరకు మార్షల్ ఆర్ట్స్
- బాలబాలికలకు విడివిడిగా మరుగుదొడ్లు.
- 1వ తరగతిలో ఆంగ్ల మాధ్యమాలలో విద్యాబోధన (సమాంతర సెక్షను)
- ఇతరములు (దాతల వివరాలు)

# బడి పిలుస్తోంది - విద్యా వారోత్సవాలు

## ప్రాథమిక పాఠశాలలో రోజు వారీ కార్యక్రమాలు

పాఠశాల విద్య - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 12-06-2018 నుండి 20-06-2018 వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో "బడి పిలుస్తోంది - విద్యా వారోత్సవాలు" నిర్వహించాలని సంకల్పించింది. దీనిలో భాగంగా వారం రోజుల పాటు పాఠశాల యాజమాన్యకమిటీ సహకారంతో ఈ దిగువ కార్యక్రమాలను నిర్వహించాలి. పిల్లలు బడికి రావడాన్ని, చదువుకోవడాన్ని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ముందస్తు ప్రణాళికతో కావలసిన వనరులు సిద్ధం చేసుకొని ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి.

| తేది | 1వ తరగతి | 2వ తరగతి | 3, 4, 5 తరగతులు |
|---|---|---|---|
| 12-6-2018 (మంగళవారం) | ♦ మన ఊరు - మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో చేరిన పిల్లలను ప్రేమతో పలకరించి వారి పేరు, అమ్మపేరు, నాన్నపేరు చెప్పించాలి.<br>♦ పిల్లలను ఒకరికొకరు పరిచయం చేసుకునే కృత్యాన్ని నిర్వహించాలి. | ♦ రంగులు వేయడం - కాగితాలు, రంగు పెన్సిళ్ళు ఇచ్చి వారికి నచ్చిన రంగులు వేయించాలి. గీతలు, బొమ్మలు గీయించాలి.<br>♦ పిల్లలు చూసిన సినిమాల పేర్లు, సీరియళ్ళ పేర్లు చెప్పించాలి.<br>♦ పాటలు పాడించాలి. | ♦ వేసవి కబుర్లు - వేసవి సెలవుల్లో ఎవరెవరు ఏమేమి చేసారో మాట్లాడించాలి.<br>♦ వేసవిలో చేసిన ఏదైన ఒక సన్నివేశాన్ని బొమ్మ గీయడం. కాప్షన్ రాయడం, పిల్లలు గీసిన బొమ్మలు ప్రదర్శించాలి. |
| 13-6-2018 (బుధవారం) | ♦ పిల్లలకు ఇష్టమైన వాటి గురించి చెప్పించాలి.<br>♦ పిల్లలకు వచ్చిన పద్యాలు, అభినయ గేయాలు పాడించాలి.వారిని ప్రశంసించాలి.<br>♦ పాఠశాలలోని పనిచేస్తున్న అందరు ఉపాధ్యాయులను పిల్లలకు పరిచయం చేయాలి.<br>♦ పై తరగతుల విద్యార్థులను కూడా పరిచయం చేయాలి. | ♦ అభినయ గేయాలు పాడించాలి.<br>♦ కూరగాయలు, పండ్లు, పక్షులు మాస్కులు తగిలించి వాటి గురించి మాట్లాడించాలి. (ఉదా: నా పేరు టమాటా, నేను ఎర్రగా, పుల్లగా ఉంటాను)<br>♦ వృత్తంలోకి దూకడం, బంతి విసరడం వంటి చిన్న చిన్న ఆటలు ఆడించాలి.<br>♦ రిథమిక్ చప్పట్లు, గీతలమీద నడవడం వంటి పనులు చేయించాలి. | ♦ **'నా స్నేహితులు'** - స్నేహితులు ఇద్దరు జట్టుగా ఏర్పడాలి. ఒకరి గురించి అతడంటే తనకు ఎందుకు ఇష్టమో మరొకరకు చెప్పాలి.<br>♦ తను బొమ్మలు గీసి పేర్లు రాసుకొని ప్రదర్శించాలి.<br>♦ ఇంకా బడికిరాని పిల్లలెవరో గుర్తించి వారి గురించి మాట్లాడాలి. ఇంటికి వెళ్ళి పిలవాలి. కారణాలు తెలుసుకోవాలి. |
| 14-6-2018 (గురువారం) | ♦ చిన్న చిన్న గేయాలు నేర్పించాలి.<br>♦ ఇంగ్లీషు మీడియం విద్యార్థులకు రైమ్స్ నేర్పించాలి.<br>♦ చిన్న చిన్న కథలు (ఆహ్లాదం కలిగించేవి) వినిపించాలి.<br>♦ పిల్లల చేత స్వేచ్ఛగా మాట్లాడించాలి. | ♦ రంగులు వేయడం - రంగులను పళ్ళెంలో పోసి వేళ్ళతో అద్ది కాగితంపై ముద్రలు వేయించాలి.పిల్లల చేతి గుర్తులు తరగతి గదిలో ప్రదర్శించాలి.<br>♦ **ఒక నిమిషం** ఆటలు ఆడించాలి - ఒక నిమిషంలో డబ్బాలో గోలీలు వేయడం, బొట్టుబిళ్ళవు ముఖానికి అంటించుకోవడం, బోర్డుమీద సున్నాలు, గీతలు గీయడం వంటి ఆటలు ఆడించాలి.<br>♦ చేతులు కడగడం, పిల్లల్ని పంపుదగ్గరకు తీసుకువెళ్ళి సబ్బుతో చేతులు కడగడం-రుమాలు ఉతకడం చేయించాలి. | ♦ **నాకు నచ్చినవి - నా ఇష్టాలు:** ప్రతి విద్యార్థి తనకు చ్చిన పువ్వు, పక్షి, జంతువు, సినిమా, హీరో, ఆట, పాట, వంటకం, పండు, స్నేహితులు, బంధువులు మొదలైన వాటి జాబితా రాసి ప్రదర్శించాలి.<br>♦ పాటలు పాడించాలి,<br>♦ అచ్చులు వేయడం - వేలిముద్రలతో రంగులు అద్ది అచ్చులు వేసి, డిజైన్‌లు గీసి ప్రదర్శన చేయాలి. |

| తేది | 1వ తరగతి | 2వ తరగతి | 3, 4, 5 తరగతులు |
|---|---|---|---|
| 15-6-2018<br>(శుక్రవారం) | ♦ బంధువుల పేర్లు చెప్పించాలి.<br>♦ వారు ఏ ఊరిలో ఉంటారో అక్కడికి ఎలా వెళ్ళాలో మాట్లాడించాలి.<br>♦ వివిధ రకాల బొమ్మలను చూపి గుర్తించమనాలి. | ♦ బంధువుల పేర్లు చెప్పించాలి.<br>♦ వారు ఏ ఊరిలో ఉంటారో అక్కడికి ఎలా వెళ్ళాలో మాట్లాడించాలి.<br>♦ బడి ఆవరణంలో నుండి రాళ్ళు, ఆకులు, పుల్లలు సేకరించి వాటిని వివిధ పేటర్న్‌లుగా పేర్చమనాలి.<br>♦ పక్షులు, జంతువులు అరుపులు ఆటలు ఆడించాలి.<br>♦ ఇంగ్లీష్ రైమ్స్ చెప్పించాలి. | ♦ హాయ్ బుజ్జి వంటి వార్తాపత్రికలలో వచ్చిన కథలు, పజిల్స్, జోక్స్ చదివించాలి.<br>♦ తమకు నచ్చిన కథ, జోక్స్‌ను పత్రికల నుండి కత్తిరించి, పేపర్‌పై అంటించి తరగతిలో ప్రదర్శించాలి.<br>♦ తాను చదివిన కథను సంభాషణలుగా మార్చి నాటకీకరణం చేయించాలి.<br>♦ చదువు ప్రాధ్యాత తెలిపే 'చదువంటే మూడో కన్నురా విద్యార్థి' వంటి పాటలు పాడించడం.<br>♦ చెత్తబుట్ట ఏర్పాటు – పాత అట్టపెట్టెలు సేకరించి తరగతి గది డస్ట్‌బిన్ తయారు చేయించాలి. వినియోగించేందుకు ఏం చేయాలో చర్చించాలి.<br>♦ పాఠశాల గ్రంథాలయాలలో ఉన్న కథల పుస్తకాలు ప్రదర్శించాలి. |
| 18-6-2018<br>(సోమవారం) | ♦ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించాలి. పిల్లలకు దత్తత ఇవ్వాలి.<br>♦ పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించాలి. | | ♦ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించాలి. పిల్లలకు దత్తత ఇవ్వాలి.<br>♦ పాఠశాల ఆవరణలోని మొక్కలకు పాదులు చేయడం, నీరు పోయించాలి.<br>♦ పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించాలి. |
| 19-6-2018<br>(మంగళవారం) | ♦ వారాల/నెలల పేర్లు చెప్పించాలి.<br>♦ పక్షుల కూతలు / జంతువుల అరుపుల వినిపించమనాలి.<br>♦ పాఠశాల ఆవరణలో స్వేచ్ఛగా ఆడుకోనివ్వాలి. | ♦ శ్లోకాలు, పద్యాలు పలికించాలి.<br>♦ ఇసుక కుప్పలు – ఇసుక కొద్దిగా తడిచేసి, గ్లాసులు, కొబ్బరి చిప్పలతో నింపి ఇసుకు కుప్పలు తయారు చేయించాలి. వాటిని పూలు, ఆకులు, పుల్లలతో అలంకరింప జేయాలి.<br>♦ అమ్మలా, నాన్నలా నటించడం చేయించాలి.<br>♦ కూరలు, పండ్లు పూలు అమ్మేవారిలా నటింపజేయాలి. | ♦ రంగు కాగితాలు కత్తిరించి డిజైనులు చేయించాలి.వాటిని బడి ఆవరణలో ఉండే చెట్టుకు వేలాడదీయించాలి.<br>♦ జయ జయ జయ ప్రియ భారత జనయిత్రి వంటి దేశభక్తి పాటలు పాడటం.<br>♦ వార్తాపత్రికల్లో ఉండే పదాలు కత్తిరించి అట్టలపై అంటించి వర్డ్‌బ్యాంక్ తయారు చేయించాలి.<br>♦ తమకు నచ్చిన హీరో / క్రీడాకారుడు/ నాయకుడి గురించి మాట్లాడించాలి. |
| 20-6-2018<br>(బుధవారం) | ఎస్.ఎమ్.సి సభ్యులు, దాతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అంతా కలిసి సహపంక్తి భోజనం చేయాలి. బాల సభ నిర్వహించాలి. డిజిటల్ తరగతి గదులున్నచోట బాలల చిత్రాలు ప్రదర్శింపచేయాలి. విద్యావారోత్సవాలు కార్యక్రమంలో నిర్వహించిన అంశాలను సమీక్షించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలి. | | |